# ముగ్గురు నిర్భాగ్యులు

ఏ ముగ్గురు నిర్భాగ్యుల్ని గురించైతే నేనీ కథను వ్రాస్తున్నానో, ఆ నిర్భాగ్యత్రయంలో మొట్టమొదటి వాణ్ణి నేనేనని సవినయంగా విన్నవించుకుంటున్నాను. బంధాలన్నిటిలోను స్నేహబంధముంది చూశారూ, అది చాలా గొప్పదనే విషయం మీకు తెలియందేమీ కాదు. అందులోనూ నాకు చంద్రం, కాంతారావులకు పరస్పరమూ వున్న మైత్రి భర్తృహరి అన్నట్టు 'ఆది కొంచెము, తరువాత వధికమగుచు తనరు మధ్యాహ్నానంతర జనితమైన ఛాయ'వంటిదని మా పంతులుగారు ఉవాచ! కయ్యానికి, వియ్యానికి, నెయ్యానికి సమానులు కావాలన్న ఆర్యోక్తి ప్రకారం మేము ముగ్గురమూ ఒకే రకమైన కుటుంబాల్లో పుట్టి, ఒకే బడిలో చదువుకొని, ఒకే తరహా ఉద్యోగంలో వున్నవాళ్ళం. ఆ ఉద్యోగమేమిటో గూడా ఇప్పుడే చెప్పేస్తున్నాను. ఎందుకంటే మీరు ఈ కథమాంచి రసపట్టులో నడుస్తున్నప్పుడు 'మీ ఉద్యోగమేమిటో చెప్పడం మరచిపోయావేమయ్యా?' అని నిలదీసి అడిగేయగలరు. మేము ముగ్గురమూ హైస్కూలు వదలిపెట్టిన మరుక్షణంనుంచీ ఇప్పటివరకూ అరక్షణం తీరికలేకుండా వెలగబెట్టుతున్న ఉద్యోగం పేరు నిరుద్యోగం!

* * *

పానగల్లు పార్కుతో పరిచయమున్న వాళ్ళు మదరాసు మహానగరంలో ఎందరున్నారో నాకు తెలియదు. నాకు మాత్రం ఆ పార్కుతో వున్న సంబంధం సీతాదేవికి అశోకవనంతో వున్న ఆత్మీయత లాటిది. ఐతే ఒక్క భేదం. అశోకవన నివాసం సీతాదేవికి సంతాపకారణమైంది. నాకు పానగల్లు పార్కు కల్గించింది సంతాపం కాదు, సంతోషం. పాదలేపనం దొరగ్గానే హిమాలయాలకు గాలిలో ఎగిరిపోయిన ప్రవరుడిలా, అవకాశం దొరగ్గానే మా రోశ్శపాడు గ్రామం ప్రక్కన అనుదినమూ పరుగెత్తే బాలవినాయగం కంపెనీవారి బస్సులో కూచొని, కండక్టరుని బతిమాలుకొని జెమినీ స్టూడియోదగ్గర కేవ్ మెంటు [illegible] దూకి, అటునుండీ రాజకుమారి టాకీసువరకూ ఒక్క పరుగు తీసి, తరువాత దాతో చాలా పరిచయం కలిగి వున్న నాలుగైదు రోడ్లని అధిగమించి, గేటు తెరవకపోయినా సరే గోడ ఎక్కి దూకి ఆ పార్కులో ప్రవేశించేప్పటి నన్ను మీరు చూడడం గనుక తటస్థించితే నూరు యోజనాల సముద్రాన్ని దాటి, లంకను గాలించి అశోకవనంలో కాలిడిన ఆంజనేయునితో పోల్చకుండా ఉండలేరు! ఆ ఉద్యానవనం మధ్య రెండు రావిచెట్లు, ఆ చెట్ల చుట్టూ కట్టబడిన దిన్నె, ఆ సిమెంటు దిన్నె కెదురుగా ఒక ప్రొద్దు తిరుగుడు చెట్టు (ఈ చెట్టు మాత్రం ఇప్పుడుందో, లేదో నేను చెప్పలేను) ఇవి నాకు స్వాగతమిచ్చి రారమ్మని దూరంగా వుండగానే పిలుస్తాయ్. అప్పుడు చూడాలి మన పోజు! సింహాసనాసీనుడు కావడానికి వెళ్ళే రాజాధిరాజు కూడా అంత ఠీవిగా నడువలేడు. పాలమున్నీటిలో పాపపానుపుపైన పవ్వళిస్తాడు రంగనాధుడు.

[illegible]

చేతవున్న బ్యాగును ఒక అంచున వుంచి ఆ సిమెంటు దిన్నెపైన శయనిస్తాను నేను. మా ఇద్దరికి తప్ప ఈ విశాల విశ్వంలో మరొకరికి పానుపువల్ల లభించే సుఖం అనుభవనీయం కాలేదని నా దృఢనమ్మకం!

"తెనుగు దాతల దానజలవేణిలో గిరుల్ తెప్పలై పర్వులెత్తిన" దినాల్లో పానగల్ రాజావారు ఈ పార్కును నెలకొల్పి వుంటారు. తారురోడ్లు కరిగిపోయే నిదాఘ సమయాల్లో, పగలల్లా పనిపాట్లతో విసిగి వేసారిన తరువాత చల్లగాలికోసం పట్టణవాసు లందరూ తహతహలాడే సంధ్యవేళల్లో ఎందరో విద్యార్థులు, విద్యావేత్తలు, క్రొంగొత్త వలపు జంటలు, ఆరమ్రగ్గిన వృద్ధ దంపతులు నిరాశా నిస్పృహలతో అలమటించే దీనులు, న్యూకాజిల్ ధూమంతో మేఘాల్ని నిర్మించే శ్రీమంతులు పానగల్లు పార్కులోని వృక్షచ్ఛాయల్లో హాయిగా కూచొనేవారు, కూచుంటూనే ఉన్నారు ఐతే వీరిలో ఎందరు చనిపోయి స్వర్గంలో వున్న పానగల్లు రాజావారిని తలచుకుంటున్నారో నాకు తెలియదు. ఒకరోజు, హైస్కూల్లో చదువుకుంటున్న కుర్రాడు కాబోలు, ప్రక్కన కూచొనివున్న తండ్రితో "ఏం నాన్నా! పానగల్లురాజా కూడా కాపిటలిస్టే గదా?" అన్నాడు. తండ్రి చాలా అనుభవజ్ఞుడిలా వున్నాడు. కొంతసేపు ఆలోచించి "భారతీయులమైన మనం గమనించవలసిన సత్యం ఒకటి వున్నది. ఫ్రాన్సు ఇంగ్లాండు దేశాల్లోవలే కాపిటలిజం, అందులోనూ ముఖ్యంగా రాజరికం మన దేశంలో నిరంకుశంగా ఎప్పుడూ ప్రవర్తించలేదు. రాజరికాల ప్రాపులోనే కవిత వర్ధిల్లింది. హైందవ సంస్కృతికి ప్రతిబింబాలైన కళల కన్నిటికీ ఆటపట్టులైన దేవాలయాలు రాజరికాలవల్లనే రూపు దాల్చినాయ్. ప్రజాసేవను గురించి ఉపన్యాసాలు దంచకపోయినా పూర్వం ధనవంతులు అంతో, ఇంతో ప్రజాసేవను కార్యరూపంగా చేసి చూపెట్టారు" అన్నాడు. పానగల్లు పార్కులో ఈలాటి సంభాషణలు ఎన్నైనా జరుగుతుంటాయ్. నేను ఉపాధ్యాయులదగ్గర నేర్చుకొన్న చదువు ఈ పార్కులో తెలుసుకొన్న లోకజ్ఞానముందు సూర్యకాంతిలో కాగడాలాటిది. అంటే మా టీచర్లు చరిత్ర సివిక్సు పాఠాలు చెప్పలేదనికాదు నే ననడం, వారెంత చెప్పినా నాబుర్ర కెక్కలేదని.

పార్కులో ప్రవేశించిన మొదటిరోజే నాకు వరసన్నతో పరిచయం కలిగింది. వరసన్న పార్కుకు సంరక్షకుడు. సంరక్షకుడన్న పదం ఆంగ్లంలోని గార్డియన్ కు తర్జుమాగా భావించి, వరసన్న కంతటి బిరుదం ఇవ్వడం మీకు అనుచితంగా తోస్తే, సాదాగా కాపలా మనిషి అనే అతణ్ణి వ్యవహరించుకొందాం. మనం ఏలా అనుకొన్నా వరసన్నకు నష్టమయ్యేదేమీ లేదు. కార్పరేషన్ వారు అతణ్ణి బంట్రోతు అంటారో, తోటమాలి అంటారో, మరేమంటారో మనకు తెలియదు గానీ నెల నెలకూ ముప్ఫై రూపాయలు మాత్రం అతనికి ముట్టజెపుతూ ఉంటారు (ఈ ముప్ఫై రూపాయల్లో స్కేలెంతో, అలవెన్సు ఎంతో వరసన్నకే తెలియదు) "తమది ఏవూరు బాబూ?" అని అతడు



“తమది ఏవూరు బాబూ?” అని అతడు పల్కరించేడు. నేను తలఎత్తి అతణ్ని చూచాను.

పల్కరించేడు. నేను తల ఎత్తి అతణ్ని చూచాను. అరవైఏళ్లు దాటినా దృఢకాయుడే. బీడి త్రాగుతున్నాడు, పొగ మాత్రం నాపైకి గాకుండా మరోకవైపుకు వదులుతూ. నేను మా ఊరిపేరు చెప్పాను. అతడు “ఇక్కడికెందుకు వచ్చారు?” అని, నేను జవాబు చెప్పకపోవడం చేత, “ఏదో పనిమీద వచ్చివుంటారు. ఐతే ఈ రాత్రిపూట ఎక్కడైనా బస చూసుకోకుండా ఇక్కడెందుకు పడుకొన్నారు?” అన్నాడు. అతని ధోరణిని చూచి నేను భయపడ్డాను. తపస్సు చేసినాసరే మదరాసు పట్నంలో నా కింతకంటే మంచి ఆశ్రియం దొరకదు. నరసన్న నేనక్కడ పడుకోవడానికి వీల్లేదంటే నాగతి అధోగతి! అందుకనే కొంచెం ధైర్యం తెచ్చుకొని, లేచి నిటారుగా కూచొని చెప్పవలసిన మాటలు కొంత్తా హుందాగా హుషారుగా చెప్పేశాను.

తీరా విన్నతరువాత నరసన్న దిన్నెపైన ఒక మూల కూచొని “ఐతే రేడియోలో పాడడానికి వచ్చారా బాబయ్యా” అన్నాడు. బదులు చెప్పకుండా మరేమనుకొన్నావ్ అన్నట్టు గంభీరంగా అతనివైపు చూచాను. “బాబ్బాబూ! ఐతే ఒకపాట పాడండి” అని మారాము చేయడం ప్రారంభించాడు. ఎవరైనా పాడమంటే బెట్టు సరిచేసుకోవడమన్నది మన జన్మలో లేదు. అన్నివిధాలా నిరుపయోగమైన నా బ్రతుక్కు పరమాత్ముడు ఈ ఒక్క వరం మాత్రం ప్రసాదించాడు. కొంచెం బాగా పాడగలను. పాడగలిగివుండీ ఎవరైనా పాడమన్నప్పుడు పాడకపోవడం కళకు ద్రోహం చేయడమని నా అభిప్రాయం. సరే, అప్పటి కేదో పాడాననుకోండి. ఆ పాటతో నరసన్న గుమ్మైపోయాడు. అతడాలా ముగ్ధుడైపోవడానికి నా పాటే కారణమని నేను చెప్పను. ఆ స్థల మాలాటిది. పానగల్లు పార్కులో వెన్నెల రాత్రులు, అబ్బ! ఎంత హాయిగా ఉంటాయ్. వెన్నెల్లో రావిచెట్టు వెలుగు నీడల క్రింద కూచొని, కాసేపు ఇతర చింతలు మరచిపోయి, పాటలోని భావంతో ఏకమై ఎవరు ఏపాట పాడితేనేం, హాయ్ హాయనిపిస్తుంది.

రెండుమూడు నెలల కొకసారి రేడియోవాళ్లు రమ్మన్నప్పుడల్లా మద్రాసువెళ్ళడం, పానగల్లు పార్కులో చెట్టుకింద బస

# ★ ముగ్గురు నిర్భాగ్యులు ★

చెయ్యడం, పాటపాడినందుకు దొరికిన పారితోషికం డబ్బులు చేతిలోవున్నంత వరకూ అక్కడే కాలక్షేపం చేసి తరువాత ఇంటిదారిపట్టడం ఈలా అనేకసార్లు జరిగింది. ఒకసారి, నిన్న మొన్న నే జరిగినట్టున్నా రెండేండ్ల క్రిందటి మాట.

ఒకపాల వెన్నెలరేయి నరసన్న పాడమంటే పాడుతున్నాను. కృష్ణలీలాతరంగిణిలో రాసక్రీడా మహోత్సవ సంద దగ్గరికివచ్చి "ఈలా ఒక మనిషివచ్చాడా?" అన్నారు. "ఏమనిషి" అన్నాడు నరసన్న. ఇక అతనితో మాట్లాడ్డం అనవసరమనుకొని వాళ్లు రెండుమూడుసార్లు పార్కు చుట్టూ తిరిగి వచ్చినదారివెంబడే వెళ్లిపోయారు. మళ్లీ పాట అందుకొన్నాను.

ఇంతలో ఒక మానవాకారం మావైపు రావడం మొదలెట్టింది. డిటెక్టివు నవలల్లో అపరాధపరిశోధకుణ్ణి ఫలానా రాత్రి పదిగంటలకు నిర్జనమైన స్థలంలో ర్భంలో శ్రీకృష్ణ భగవానుణ్ణిచూచి విమానస్థితలైన దేవాంగనలుపాడినపాట. "కలయతి వనభువి కమలేక్షణ మిహ, కలిత లలిత మురళీకల నినదం'..." నారాయణతీర్థులపాట నాబోటివాళ్లు అన్వేషించే ఆనందానికి మీట! వేదాంతులు కోరే ముక్తికి బాట! పాట పూర్తి గాకండే ము పార్కులో ఒక మూల ఏదో అలజడైంది.

ఆపేశాను పాట మధ్యలో. నరసన్న లేచి చూచి "ఏమీ లేదు, మీరు పాడండి బాబూ" అన్నాడు. మళ్ళీ పాట మొదలెట్టాను. కానీ దాన్ని పూర్తిచేసే ప్రాప్తానికి మాత్రం నేనా రాత్రి నోచుకోలేదు. రెండుగీతలుపాడేసరికి గేటు తెరచుకొని ఇద్దరు పోలీసువాళ్ళు వచ్చారు. ఎందుకోగానీ నరసన్నకు పోలీసువాళ్లంటే గిట్టదు. అతడు వాళ్ళని పలకరించనేలేదు. వాళ్ళే కలుసుకో అని వ్రాసిన అపరిచితవ్యక్తి ఏలా అతణ్ణి సమీపిస్తాడో తెలిసినవాళ్లకు ఇతని రాక ఏమీ ఆశ్చర్యం కలిగించదు. కానీ నేను మాత్రం పాట ఆపేసి "ఎవరు?" అని అరిచాను. ఆగంతుకుడు "అరవకు, అరవకు" అంటూ దగ్గరికి వచ్చాడు. వాడు ఆరుమాసాలకు పూర్వం అజపజా తెలియకుండా ఎక్కడికో పారిపోయిన మా కాంతారావు!

*　　*　　*

కాంతారావుకు తండ్రి లేడు. తల్లి మాత్రంవున్నది. ఆస్తిలేదు. అప్పుమాత్రం వున్నది. జీవితానికిఅత్యవసరమైన కనీసపు లౌకిక జ్ఞానంకూడా లేదు. కానీ పగటికలలు మాత్రం కావలసినన్ని కన్నాడు. ఆ కలల్ని సఫలంచేసుకోవడానికి వాడు పడినపాట్లు 'రామరామ, పగవాడికైనా వద్దు బాబూ' అనిపిస్తాయి. హైస్కూల్లో చదువుకొనేప్పుడే వాడు సినిమాలంటే పడిచచ్చేవాడు. నాకు తెలిసి వాడు చూడని తెలుగు, తమిళ, హిందీ చిత్రాలు లేవు. ఈమధ్య, మద్రాసు వచ్చిన తరువాత ఇంగ్లీషు సినిమాలు కూడా చూస్తున్నాడట! జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు తానొక గొప్ప యాక్టరైపోగలడని వాడి నమ్మకం! ఇంతవరకూ ముఖానికి రంగు పూసుకొని స్టేజిపైన్నైనా అడుగు పెట్టని కాంతారావుకు ఈ నమ్మకం ఎందుకు కలిగిందో నాకు అప్పటికీ, ఇప్పటికీ అనూహ్యంగానే వుంది. ఎవరికీ చెప్పకుండా వున్న వూరు విడిచిపెట్టి వాడు రావడం రావడం నేరుగా మద్రాసుకే వచ్చాడట. వచ్చిన తరువాత ఇక్కడేం చేసివుంటాడో వాడు చెప్పలేదు. వాడు చెప్పకపోయినా మనం ఊహించుకోవచ్చు. స్టూడియోల చుట్టూ చెడతిరిగి వుంటాడు. ప్రొడ్యూసర్ల కార్ల నెంబర్లు, యాక్టర్ల ఇండ్ల నెంబర్లు మావాడు గడగడ ఒప్పజెప్పగలడు.

యాక్టరుగా తనకు సినిమాలో ప్రవేశం దొరకదని తెలుసుకోవడానికి కాంతారావుకు నాల్గు నెలలు పట్టిందట. ఇంకొక ఉపాయం కనిపెట్టాడు. మదరాసులో నాలుగైదు కత్తియుద్ధాల జట్లున్నాయి. అవి జానపదచిత్రాలు విరివిగా చలామణి అవుతున్న రోజులు. ప్రతిచిత్రంలోనూ విధిగా కత్తియుద్ధాలు, కుస్తీలు వుండేవి. స్టూడియోల్లో ప్రొడ్యూసర్లకే కావలసినంతమందిని చేర్చి వాళ్ళకు కత్తియుద్ధపు తరిఫీదు ఇవ్వడంకంటే ఈలాటి

రైలులో పడుకొని ప్రయాణం చేస్తున్న ప్రయాణీకునితో, ప్రక్కనే నిలుచొని ప్రయాణం చేస్తున్న స్త్రీ—

"మెలకువ వచ్చినట్లుంది? కొంచెం లేచి కూర్చుంటారా?"

"అసలు నిద్రే పోందే!"

"మరెందుకాలా కళ్లు మూసుకపడుకొన్నారు?"

"మీలాంటి యువతీమణులంతా యిలా నిలుచుని ప్రయాణం చేస్తుంటే చూడలేక!"

—గోపిశ్రీ




కేశవర్ధని అ. 14; షాంపూ అ. 14. అందరు డీలర్లవద్ద లభిస్తాయి.
టేక సౌత్ ఇండియా కెమికల్స్. క్రాస్‌కట్‌రోడ్డు, కోయంబుత్తూరుకు వ్రాయండి.

కత్తియుద్ధపు జట్లను పిలిపించుకొని ఒకటి రెండు పాట్లు తీసుకొని ఐందనిపించేయడం మామూలు. అదృష్టంకొద్దీ కాంతారావుకు ఒక జట్టులో ప్రవేశం దొరికింది. రెండు నెలలు సహచరుల శిక్షణక్రింద కత్తి తిప్పడం నేర్చుకొన్నాడు. (మొదట చేతబట్టింది కొయ్యకత్తి కావడంవల్లనే వాడి శరీరాంగాలన్నీ సురక్షితంగా ఉన్నాయని నా ఉద్దేశం) కానీ అంతా సిద్ధమైన తరువాత తమ జట్టుకు ఒక సినిమాలో దొరుకుతుందనుకొన్న ఛాన్సును, తక్కువ డబ్బుకే సమ్మతించినందువల్లేమో, ఇంకొక జట్టు కొట్టేసింది!

కాంతారావు గాలిమేడ కూలిపోయింది. వాడు సముద్రంలో దూకేయాలని కూడా అనుకొన్నాడట, కానీ ప్రయత్నించలేదు! నైరాశ్యమనే అంధకారంలో అలమటించిపోతున్న వీడికి ఉన్నట్టుండి మరొక ఆశాజ్యోతి కనిపించింది. ఏ జట్టయితే తనజట్టుకు రావలిసిన ఛాన్సును కొట్టేసిందో అది ఒకరిద్దరు కొరతగా వుండడంవల్ల కాంతారావును ఆహ్వానించింది. పిలచిందితడవుగా ఆ జట్టులో చేరి, ఒకటి రెండుసార్లు స్టూడియోకు వెళ్ళి, సహచరులతో సహా తన ప్రావీణ్యాన్ని ప్రొడ్యూసర్లకు, డైరెక్టర్లకు తెలివిడి జేసుకొని, వాళ్ల అంగీకారాన్ని సంపాదించి, ఈ దెబ్బతో వెండితెరపైన ఒక వెలుగు వెలిగిపోవచ్చుననుకొని తన జన్మ సఫలమైపోయినట్టు భావించేశాడు కాంతారావు! ఐతే వాడికేం తెలుసు, పాపం ముసళ్లపండగంతా ముందేవుందని!

వారం పదిరోజుల్లో కత్తియుద్ధం షూటింగు జరుగబోతుందనగా, కాంతారావును మొదటి జట్టువాళ్లు నిలదీసి అడిగారు, తాను ఏ సంస్థయొక్క ప్రాపులోనైతే కత్తిసాము నేర్చుకొని ఇంతటి ప్రయోజకుడయ్యాడో, ఆ సంస్థకే ద్రోహం తలపెట్టి ఎదుటి పార్టీలో చేరిపోయినందుకు ఖంజాయిషీ చెప్పుకోమని. నోట మాట రాకుండా కాంతారావు స్థాణువై నిలిచిపోయాడు. "మంచిమాటల్తో చెబుతున్నాం. నువ్విక్కడ ఉన్నంతకాలం మాలో ఒక్కడుగావుండి, కష్టసుఖాల్లో, లాభనష్టాల్లో మాతోబాటు పాలుపుచ్చుకుంటివా సరేసరి. లేకుంటే ఏమౌతుందో నీగతి, ఆలోచించుకో. జాగ్రత్త!" అని వాళ్ళు వెళ్ళిపోయారు.

కాంతారావు స్వతహాగా కొంచెం మొండిధైర్యమున్నవాడు. ఏమౌతుందో కానీ అనుకొని వాళ్ళ బెదరింపుల్ని ఖాతర్ చేయకుండా, తన పనేమో తాను సాగించాడు. నాలుగురోజుల్లో వాడు బసచేసివుండిన టి. నగర్ సరిహద్దుల్లో (ఇక్కడ కొన్ని వందల పూరి గుడిసెల్లో కొన్ని వేల మంది దరిద్ర నారాయణులు నివసిస్తున్న విషయం మీకు విదితమే ననుకుంటాను) రెండుమూడు దొంగతనాలు జరిగాయ్. దొంగతనం చేసింది కాంతారావని అనుమానంగా వున్నదని ఒకమారు, అనుమానమేమిటి, అక్షరాలా వాడేనని రెండవమారు పోలీసువాళ్ళకు ఫిర్యాదులు దాఖలు చేయబడ్డాయి. కాంతారావు ఎక్కడో ఒక చోట రాత్రింబవళ్లు బయటికి రాకుండా తలదాచుకొన్నాడు. వాడు నాకు పార్కులో కనపడినరోజున స్టూడియోలో కత్తియుద్ధం షూట్ చేశారట. ఏలాగైనా సరే ఆపని కాస్తా పూర్తైన తరువాత పోలీసులకు దొరికిపోయినా ఫరవాలేదనుకొని కాంతారావు సందుగొందుల్లోపడి స్టూడియోకు వెళ్తుండగా, దారిమధ్య 'శీకులు పసికట్టి, వెంటాడడం ప్రారంభించారు. వాళ్ళను తప్పించుకొనేసరికి వీడిపని చావు తప్పి కన్ను లొట్టబోయినంత పనైంది

కథ విన్న తరువాత "ఐతే నీ మరుసటి కార్యక్రమమేమిట్రా?" అని అడిగాను. "మన వూరికి వచ్చేస్తానురా బాబూ! సినిమాలూ వద్దు, దట్టుబండలూ వద్దు. ఒకసారి సిటీపోలీసుల చేతుల్లో పడ్డామంటే మళ్ళీ అంతే" అన్నాడు కాంతారావు!

* * *

ఆ మరునాడు రేడియోవాళ్లిచ్చిన పాతిక రూపాయలు జేబులో వేసుకొని హోటల్‌కువెళ్లి స్ట్రాంగు కాఫీ సుధను సేవించి, బస్ స్టాపింగువద్ద నిలడి సిగరెట్ కాల్చుకుంటూండగా "అద్దాలండీ, అద్దాలు" అని ఒక కేక వినపడ్డది. వెనుతిరిగి చూచాను గదా, మా చంద్రం కనపడ్డాడు! "ఇదేమిట్రోయ్! ఏదో టెక్నికల్ కోర్సు చదువుతున్నట్టు జాబులు వ్రాసి ఈ వ్యాపారం పెట్టుకొన్నావ్" అన్నాను. నామాటల్లో ఎట్టిభావోద్రేకం గోచరించిందో నేను స్పష్టంగా చెప్పలేకపోతున్నానుగానీ, ఆ క్షణాన రోడ్డున పోతున్నవాళ్లందరూ నాకేసి చూచి వీడెవడో పల్లెటూరివాడు కాబోలనుకొని నవ్వుకొన్నారు. చంద్రం ఒక శుష్కహాసంతో "చదువుమానేసి నెలరోజులైందిరా" అన్నాడు. "ఏం? ఏమైంది? అసలు చదివినన్నినాళ్లు ఎక్కడ భోంచేశావ్? నాకు తెలిసి మీ వాళ్లెవరూ నీకు డబ్బు పంపించేస్థితిలో లేరు గదా? జీతం ఎలాకట్టేవు? నీ బసెక్కడో వ్రాయరా అంటే వ్రాశావుకావేం?" అని ప్రశ్నల వర్షం కురిపించాను. చాకలిపేటలో ఎవరో ఒక మహారాజు రెండుపూటలా ఇంతతిండి పడేస్తానన్నాడట. వారిని వీరిని యాచించి దొరికిన డబ్బుతో ఆర్ట్స్ కాలేజిలో ఏదో కోర్సు తీసుకొని నాలుగు నెలలు చదివేసరికి వీడికి తల ప్రాణం తోకకు వచ్చిందట. చాకలిపేటలో ఇల్లెక్కడ? మౌంటురోడ్డులోని ఆర్ట్స్ కాలేజి ఎక్కడ? పైసాకు టికాణాలేని చంద్రం ఏమిటి? నాలుగు సంవత్సరాల టెక్నికల్ కోర్సు ఒకటి పూర్తిచేయాలనుకోవడమేమిటి? దరిద్రుడు ఉన్నతమైన ఆశయాలు, లక్ష్యాలు కలిగివుండడం ఆత్మోన్నతికి కాదు, ఆత్మవినాశానికే ననిపించింది నాకు!

"ఐతే ఈ అద్దాలెక్కడ సంపాదించావురా?" అన్నాను. అది కూడా స్వంత వ్యాపారం కాదు, ఏదో కమీషన్ ఇస్తారట వీడికి! "నీ వ్యాపారము, నీ కమీషను ఏట్లో కలిశాయిగానీ నువ్వు ఊరికి రారా బాబూ! చిక్కిసగమైపోయావ్ 'బ్రతికియుండిన శుభములబడయవచ్చు' అన్నారు. ఇక్కడుంటే నూరేండ్లనీ బ్రతుకు కేపో, మాపో తెల్లవారేటట్టుంది" అన్నాను. "వచ్చేయాలనుకొంటున్నానురా" అన్నాడు తలవంచుకొని.

అప్పుడే అద్దాలను స్వంతగాడికి అప్పజెప్పి, టి. నగర్ బస్సు ఎక్కాం. త్రోవలో చంద్రానికి కాంతారావు కథ చెప్పి" ఒకే చంద్రం! మనం ముగ్గురమూ నిర్భాగ్యులమే. నేను సంగీతంలో అపారమైన పాండిత్యం సంపాదించాలని కలగన్నాను. నువ్వుచదివి చదివి పెద్ద విజ్ఞానివైపోవాలనుకొన్నావ్. కాంతారావు మహానటుడుగా తయారై కళాసేవ చేయాలనుకొన్నాడు. మీ ఇద్దరికంటే నేనే ఒకచుట్టు మెరుగు. సంగీతకళాకోవిదుణ్ణి కాలేకపోయినా పల్లెటూర్లల్లో హరికథలైనా చెప్పి నాపొట్ట నేను పోషించుకోగలను. ఆమాటకువస్తే మీకు మాత్రమేం లే? ఏ ఆఫీసులో పడివున్నా నెలకు అరవై రూపాయలు ముట్టజెప్పకపోరు. జీవితంలో ఇవే మనం అందుకోతగిన మహోన్నత శిఖరాలు! ఇంతటితో తృప్తిపడి ఊరుకొందాం. ఏమంటావ్" అన్నాను. "అవునురా అవునురా" అని చంద్రం తల ఊపాడు.

ఆ మరునాడే ముగ్గురమూ మా ఊరికి వచ్చేశాం. ఐతే చంద్రం, కాంతారావులు ఎంతోకాలం మా ఊరిలో ఉండలేదు. పట్టుమని పదిరోజులున్న తరువాత మొదటిసారి వెళ్లినట్టే ఎవరితోనూ చెప్పకుండా పలాయనం చిత్తగించారు. ★